విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 19, నవంబరు 2025

దళిత గిరిజన మైనార్టీలపై దాడులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ పిలుపు

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మ గౌరవం కోసం సీపీఐ జాతీయ సమితి పిలుపులో బాగంగా మంగళవారం అనంతపురం నగరంలో క్లాక్ టవర్ వద్ద సిపిఐ నిరసన చేపట్టింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళిత గిరిజనులు, మహిళల, మైనార్టీలపైన దాడులు జరుగుతున్నాయని కేంద్రంలో నరేంద్రమోడీ 11 ఏళ్ల కాలంలో అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింసలు తీవ్ర స్థాయికి చేరాయని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌పై చెప్పుతో దాడి జరిగి 50 రోజులు అవుతున్న ప్రధాని నరేంద్ర మోడీ పట్టించుకోలేదని అన్నారు. దేశ పాలన ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ కనుసన్నలలో సాగుతోందని ఎద్దేవా చేశారు. లౌకిక, ప్రజాస్వామ్య వాదులు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలపై దాడులు జరుగుతున్నా ప్రధాని చర్యలు తీసుకోకపోవడం ప్రజాస్వామ్యానికే అవమానకరమని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎన్డియే ప్రభుత్వం దేశ ఆత్మగౌరవం భంగము కలిగే విధంగానూ, విధ్వసకర చర్యలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయని ఆరోపించారు. అదేవిధంగా ఇంతకుముందు మణిపూర్ రాష్ట్రంలో ఒక మహిళను పట్టపగలు వివస్త్రను చేసి బజారులో ఊరేగించి కాల్చి చంపినా వారిపై చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి శ్రీరాములు, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి పద్మావతి, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రమణ, రాజేష్, కుళ్లాయిస్వామి, పార్వతీ ప్రసాద్,నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు జిల్లా సమితి సభ్యులు నగర కార్యవర్గ సభ్యులు సమితి సభ్యులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

మైనారిటీలకు రక్షణ ప్రశ్నార్థకం

విశాలాంధ్ర–రాప్తాడు: భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రక్షణ ప్రశ్నార్థకంగా మారిందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున విమర్శించారు. సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ జనగణనలో కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ రాప్తాడులోని అంబేద్కర్ విగ్రహం దగ్గర రాప్తాడు నియోజక వర్గ కార్యదర్శి ఎం.రమేష్ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ముఖ్య అతిథి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి చేపట్టిన తర్వాత 11 ఏళ్ల కాలంలో దేశంలో మతోన్మాదపాలన, అణచివేత, అంటరానితనం కుల, మత వివక్షత హింస పెరిగిపోయిందన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో 2023 నివేదిక ప్రకారం షెడ్యూల్డ్ కులాల(ఎస్.సి)వారిపై జరిగిన నేరాలకు 57,789 కేసులు, ఎస్.టీలపై జరిగిన నేరాలకు 12,950 కేసులు నమోదవ్వగా, మహిళలపై 4.48 లక్షల నేరాలు నమోదవ్వడం విచారకరమన్నారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ రామక్రిష్ణ గవాయిపై సనాతనవాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక మాత్రమేనన్నారు. ఈ పరిస్థితులలో భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య హక్కులను హరించే దుష్టశక్తులను తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. తెలంగాణలో మాదిరి ఏపీలో కూడా జనగణలో కులగణన చేపట్టి కులాల ప్రాతిపాదికన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామకృష్ణ, నియోజకవర్గ సహాయ కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ, రాప్తాడు మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర, అనంతపురం మండల కార్యదర్శి జి.నరేష్, రైతు సంఘం నాయకులు నగేష్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు రాకెట్ల రాము, ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి ధనుం జయ, శాఖ కార్యదర్శులు రాజు, జి.పి.ఓబులేష్, కందుకూరు నల్లప్ప, ప్రసాద్, అక్కులప్ప, రెడ్డెప్ప, యుగంధర్‌రెడ్డి, నారాయణ స్వామి పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కావాలి

విశాలాంధ్ర–నార్పల : దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మగౌరవం కోసం సీపీఐ మండల కార్యదర్శి సాకే గంగాధర ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ సర్కిల్ వద్ద నిరసన చేపట్టారు. ముఖ్యఅతిది సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, సంపరివార్ కనుసన్నల్లో భారత రాజ్యాంగం లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తు న్నారు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకొనేందుకు మనమంతా నడుం బిగించాలన్నారు. జనగణల కుల గణన జరిపి బీసీలకు ఎలక్షన్లలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు చాపల రామాంజి, సుధాకర్,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి, పెద్ద పెద్దయ్య, నాగరాజు, నారాయణ ఉమాపతి, పెద్దక్కసూరి, నాగేంద్ర, సుందరమ్మ తదితరులు పాల్గొన్నారు.

దాడులు అరికట్టాలి

విశాలాంధ్ర–గుంతకల్లు: దేశవ్యాప్తంగా దళిత, గిరిజన, మైనార్టీల, మహిళల కేసులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు బి మహేష్ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మార్వో కార్యా లయం ముందు సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిరసన చేపట్టి ఎమ్మార్వో రమాదేవికి వినతిపత్రం అందజేశారు. ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా నాయకులు బి.మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్ హాజరైనారు. సిపిఐ పట్టణ సహకార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షత వ్యవహరించారు. వారు మాట్లాడుతూ గిరిజనుల పొట్టకొట్టేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారని నిప్పులు చెరిగారు. రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు మనమంతా నడుం బిగించాలన్నారు. జనగణనలో కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు తలారి సురేష్, ఈశ్వరయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, ఆటో యూనియన్ అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు, నాయకులు మల్లయ్య, సిపిఐ నాయకులు పుల్లయ్య, మధు, చిదంబరం, ఆటో సూరి, గురు, మిల్లు హమాలీలు ఏఐఎస్ఎఫ్ నాయకులు గిరి, రాజేష్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన

విశాలాంధ్ర–తాడిపత్రి: మోడీ పాలనలో ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన కొనసాగుతోందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య విమర్శించారు. మంగళవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేసి సిఎస్డిటి మల్లేష్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరి పోతున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఏ.నాగ రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఏ.నారాయణ రెడ్డి, గోపాల్ మహిళా నాయకులు లక్ష్మీదేవి, రామలక్ష్మి, వరాలు పాల్గొన్నారు.

పెచ్చుమీరుతున్న దాడులు

విశాలాంధ్ర–రాయదుర్గం: దేశవ్యాప్తంగా దళిత,

గిరిజన, మైనార్టీ వర్గాలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని పట్టణంలోని వినాయక సర్కిల్ వద్ద మంగళవారం సిపిఐ నాయకులు నిరసన తెలిపారు. అనంతపురం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగార్జున మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నప్పటికీ స్థానిక సంస్థలలో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వల్ల వేలమంది బీసీలు తమ స్థానాలు కోల్పోయారని తెలిపారు. కులగణన చేపట్టి బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షులు కొట్రెష్, సిపిఐ పట్టణ కార్యదర్శి రవి, ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్షుడు తిప్పేస్వామి, కార్యదర్శి నరసింహులు, దుర్గన్న, రాయదుర్గం తాలూకా ఏఐవైఎఫ్ అధ్యక్షుడు కుమార్, కోశాధికారి నాగయ్య, నాయకులు శంకర్, సురేష్, జునైద్, అమన్, మున్నా పాల్గొన్నారు.

ఐక్యంగా ఉద్యమించాలి

విశాలాంధ్ర–శింగనమల: దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మగౌరం కోసం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ నిరసన కార్యక్రమం చేపట్టింది. పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తదుపరి గత 11 ఏళ్లల్లో దళిత, గిరిజన,మైనార్టీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నా పరిస్థితుల్లో భారత రాజ్యాంగం, ప్రజాసామిక హక్కుల హరించే దృష్టశక్తులను తిప్పి కొట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండలసహాయ కార్యదర్శి, రాజు, బిహెచ్‌పిఎస్ మండలఅధ్యక్షులు, పెద్దన్న, వృత్తి దారుల సంఘం మండలఅధ్యక్షులు, ఓబుళపతి, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి, సురేంద్ర, రాజు,నారాయణ, పెద్దిరాజు, కొండయ్య లక్ష్మయ్య,లక్ష్మీదేవి పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

విశాలాంధ్ర–గుత్తి: సీపీఐ ఆధ్వర్యంలో దళిత గిరిజన మైనార్టీలపై దాడులను ఖండిస్తూ జన గణనలో కుల గణన చేపట్టాలని కోరుతూ మంగళవారం గుత్తి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు లౌకిక శక్తులను కాపాడేందుకు మనమంతా నడుము కట్టాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రామదాసు, పట్టణ కార్యదర్శి రాజు యాదవ్ సహాయ కార్యదర్శులు నరసింహయ్య వెంకట్రాముడు పట్టణ సహాయ కార్యదర్శులు నజీర్ మహమ్మదా ఏఐటిసి ఆటో వర్కర్స్ యూనియన్ నాయ కులు రజాక్ సూరి మమ్మద్ నగదాని రామంజి సీనియర్ రామకృష్ణ టి.భాష,గోపాల్ బెస్త శివకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థుల భద్రత బాధ్యతపై రవాణా శాఖ దృష్టి పెట్టాలి..

ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర–రాయదుర్గం: నియోజకవర్గం వ్యాప్తంగా ప్రైవేట్ ట్రావెల్స్, స్కూల్ కాలేజ్ బస్సులు నిబంధనలు ఉల్లంఘిస్తూ నడుస్తున్నాయని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు మంగళవారం ఆర్టీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. నాయకులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల ప్రాణాలను సురక్షితంగా కాపాడే బాధ్యత రవాణా శాఖపై ఉందన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజి మాట్లాడుతూ విదేశాల్లో వినియోగం తగ్గిన డబుల్‌డెక్కర్ బస్సులు మనదేశంలో మాత్రమే నడుస్తుండటం ప్రమాదకరమని, వాటిని రవాణా నుండి పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. స్కూల్, కాలేజ్ బస్సుల్లో పరిమితి మించి విద్యార్థులను తరలించడం, గ్రిల్ లేకుండా బస్సులు నడపడం, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేని వాహనాలను రోడ్డుపై నడపడం వంటి అంశాలు విద్యార్థుల భద్రతకు తీవ్ర ముప్పు అని తెలిపారు. అనుభవం లేని లేదా వయస్సు మించిన డ్రైవర్లను కొనసాగించడం ప్రమాదకరమని హెచ్చరించారు. మీనాక్షి, మాధవి, ఆల్ మదీనా, చెన్నకేశవ, ట్రావెల్స్ నిబంధనలు పాటించకుండానే బస్సులు నడుపుతున్నాయని పేర్కొన్నారు. కర్నూల్ తరహా ప్రమాదాలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యానికేతన్, అయోధ్య, భావన, ఏవీఆర్ స్టోన్ వ్యాలీ, వాణి, పీఎస్ఆర్, పీవీఆర్, వేప్పారాల రామకృష్ణ, బొమ్మణహాల్ ప్రతిభ, గోనెహాల్ మారుతి పాఠశాలల బస్సుల్లో భద్రతా నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. ప్రైవేట్ ట్రావెల్స్, స్కూల్/కాలేజ్ బస్సులకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, ఫిట్‌నెస్ లేని వాహనాల సీజ్, కర్ణాటక నుండి తెచ్చిన బస్సుల సర్టిఫికేట్ల పరిశీలన, ఓవర్‌లోడింగ్ నివారణ డ్రైవ్, డ్రైవర్ల లైసెన్సు, ఇన్సూరెన్స్, రూట్ పర్మిట్, ఫిట్‌నెస్‌పై పర్యవేక్షణ, జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొట్రెష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, నాయకులు కుమార్, నాగయ్య, రాజు, తరుణ్, మున్నా, హరికృష్ణ, బాను, ప్రకాష్, శంకర్, సురేష్, జునైద్, అమన్, అల్తాఫ్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నియంత్రిద్దాం.. సమాజాభివృద్ధికి పాటుపడదాం

విశాలాంధ్ర– శింగనమల: మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం మహిళా శిశు క్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ అరుణకుమారి అధ్యక్షతన బాల్య వివాహ నిరోధక అధికారులకు బాల్య వివాహ నిరోధక చట్టం2006, ఆంధ్రప్రదేశ్ మోడల్ రూల్స్ 2023 పైన ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండారు శ్రావణి హాజరై మాట్లాడుతూ ,గతంలో పోలిస్తే ఇప్పుడు బాల్య వివాహాల శాతం తగ్గిందని అయినా ప్రతి అధికారి సామాజిక బాధ్యతగా భావించి ఒక్క చైల్డ్ మ్యారేజ్ కూడా నియోజకవర్గంలో జరగకుండా ముందస్తుగా అవగాహన కల్పించాలని కోరారు.బాల్య వివాహ నిరోధానికి బాలబాలికల విద్యా వసతుల కోసం శాయిశక్తుల ప్రయత్నం చేయాలని సూచించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ అరుణకుమారి మాట్లాడుతూ అందరి అధికారుల సహకారంతో మహిళా శిశు సంక్షేమ శాఖ బాల్యవివాహాల నిరోధానికి పనిచేస్తుందని తెలిపారు. డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ శ్రీదేవి మాట్లాడుతూ, మిషన్ శక్తి మిషన్ వాత్సల్య పథకాల ద్వారా బాలలకు మహిళలకు అనేక సేవలందిస్తున్నామని తెలిపారు.

అర్హులందరికీ ఇళ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి

విశాలాంధ్ర–తాడిపత్రి: అర్హులైన వారందరికీ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని నందలపాడు రైల్వే స్టేషన్లో ఉన్న ప్రగతి పాఠశాలలో హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం క్రింద 32, 33, 34 వార్డులలో ఎంపికైన లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ ముందుకు సాగుతోందన్నారు. అందులో భాగంగానే అర్హులైన నిరుపేదలందరికీ గృహ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసిందన్నారు. రాబోవు రోజుల్లో కూడా పేద ప్రజల కోసం కూటమి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తుందని పేద ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తలారి అరుణ, కౌన్సిలర్లు విజయ్‌కుమార్, మంగపట్నం లక్ష్మీదేవి, కోట సుశీలమ్మ, బోసి అంజనమ్మ, బోసి రామచంద్ర మున్సిపల్ కమిషనర్ శివ రామకృష్ణ హౌసింగ్ ఏఈ రాజశేఖర్ రెడ్డి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, జెసి అభిమానులు, అనుచరులు, ప్రజలు పాల్గొన్నారు.

ఈ పంట జాబితా సరిచూసుకోండి

విశాలాంధ్ర–పెద్దపప్పూరు: రైతు కేంద్రాల వద్ద సామాజిక తనిఖీ కొరకు ఏర్పాటు చేసిన ఈ పంటల వివరాల జాబితాను రైతులు సరిచూసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి మహితా కిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సాగు చేసిన అన్ని పంటలు, బీడుగా ఉన్న భూములు అన్ని కూడా నమోదు చేశామన్నారు. కావున రైతులందరూ తమ సర్వే నంబర్లను పంట వివరాలను సరిగ్గా ఉన్నాయో లేదో సరి చూసుకుని తప్పులు ఉంటే మూడు రోజులలో తెలియజేస్తే వివరాలు సరి చేస్తామన్నారు.

కుష్టుపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర–రాప్తాడు: కుష్టు వ్యాధిబారిన పడకుండా ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా డీఎంహెచ్ఓ జిల్లా కుష్టువ్యాధి అధికారి డాక్టర్ జయలక్ష్మి సూచించారు. కుష్టువ్యాధిపై అవగాహన కల్పిస్తూ ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని మంగళవారం రాప్తాడులో పరిశీలించారు. ప్రతి ఆశా కార్యకర్త రోజు కు 20 ఇళ్ల వరకు కుష్టు వ్యాధి సర్వే చేయాలన్నారు. ఇంటి వద్దకు వెళ్లినపుడు ఇంట్లో వారందరికీ స్పర్శలేని రాగిరంగు మచ్చలు ఉన్నాయా, కాళ్ళు చేతులు కండరాలతో బలహీనత, కాళ్ళ నుండి చెప్పులు జారిపోవడం, చెవి తమ్మెలు మందంగా మారిపోవడం, కళ్ళు పూర్తిగా మూయలేకపోవడం వంటి ప్రశ్నలు అడిగారు. అనుమానంగా ఉన్న కేసులను పి.హెచ్.సి డాక్టర్ శివకృష్ణ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి సిఫారసు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ రామదాసు, సీహెచ్ఓ శివప్రసాద్, సూపర్వైజర్ అరుణ, ఎంపీహెచ్ఏ నారాయణ స్వామి, ఏఎన్ఎం ఝాన్సీ, ఆశా కార్యకర్తలు గాయత్రి, చంద్రకళ పాల్గొన్నారు.

ఆధార్ శిబిరాలు ప్రారంభం

విశాలాంధ్ర–బొమ్మనహాల్: ఉంతకల్లు, గోవిందవాడ, బొమ్మనహాల్, ఉద్దేహాళ్, నేమకల్ జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం మంగళవారం ఆధార్ శిబిరాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 26 వరకు కొనసాగుతాయని ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. ఆధార్లో సవరణ లుంటే చేసుకోవాలని ఐదు నుంచి 15 ఏళ్లలోపు పిల్లలు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. ఉంతకల్లు, కురువల్లి, నేమకల్, బొమ్మనహాళ్ సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు ఓబులేసు, రంగా, తిమ్మప్ప, శివ ఆధార్ కేంద్రాల్లో సేవలందిస్తారని తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర–గుమ్మగట్ట: రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 200 మంది విద్యార్థులు మత్తు పదార్థాల నివారణ కోసం ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రధానాధ్యపకురాలు డాక్టర్ టి. విజయలక్ష్మి మాట్లాడుతూ మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హానికరమని, యువత జీవితం సజీవంగా, ఆరోగ్యంగా సాగాలంటే వీటికి బానిసలు కాకూడదని తెలిపారు. మంచి ఆరోగ్యపరమైన జీవనశైలిని పాటించి భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డాక్టర్ పి.నగేష్,కే. వీరేష్, ఆదిల్ భాష, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఏ.ఎర్రన్న, జి.ఓబులేష్, రూపవతి, సుబ్రహ్మణ్యం స్వామి పాల్గొన్నారు.

దేశానికి జీవనాడి.. వృక్ష సంపద

విశాలాంధ్ర–జేఎన్టీయూఏ: దేశానికి జీవనాడి.. వృక్ష సంపదని తైల సాంకేతిక, ఔషధ పరిశోధనా సంస్థ డైరెక్టర్ ఆచార్య జీవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జేఎన్టీయూఏ అనుబంధ తైల సాంకేతిక, ఔషధ పరిశోధనా సంస్థ యొక్క జాతీయ సేవా పథకం విభాగం నేతృత్వంలో బుక్కరాయసముద్రం మండలం రేకులకుంట గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా వివిధ వృక్షజాతులకు చెందిన 100 మొక్కలను గ్రామస్తుల ఇళ్ళ ముందు , ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో డైరెక్టర్, ప్రిన్సిపల్ డాక్టర్ సి గోపీనాథ్ , రేకులకుంట గ్రామపంచాయతీ సర్పంచ్ కె.నరసమ్మ నాటారు. కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించుకోవాలన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర–ఎల్లనూరు: ఎల్లనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన, డ్రాయింగ్, క్రీడల పోటీలను నిర్వహించారు. 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 5వ రోజు విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, క్రీడల పోటీలు ప్రధానోపాధ్యాయుడు ఎస్.రంగస్వామి, ఉపాధ్యాయులు శ్రీరామ్ మూర్తి, పెద్దిరాజు, విజయ కుమారి, రేష్మ బేగం, ఆధ్వర్యంలో నిర్వహించారు. విజేతలకు గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా బహుమతులు ప్రదానం చేస్తామని ఉపాధ్యాయులు తెలిపారు. గ్రంథాలయ అధికారి ఎస్.జయరాములు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండకు చదువుకోవడానికి వస్తున్న గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కాలేజీ సమయాలకు అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని.ఏఐఎస్ఎ విద్యార్థి సంఘం నాయకులు మంగళవారం ఉరవకొండ డిపో మేనేజర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. విద్యార్థి సంఘం నాయకులు మంజునాథ్ మాట్లాడుతూ పాల్తూరు, హెూన్నూరు, గోవిందవాడ పాల్తూరు, ఉండ బండ, బొల్లనగుడ్డం గ్రామాలకు చెందిన ఇంటర్, ఐటిఐ పాలిటెక్నిక్ విద్యార్థులు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.విద్యార్థి సంఘం నాయకులు సుధాకర్ లాలు అమ్రేష్ పాల్గొన్నారు

సర్పంచులకు శిక్షణ

విశాలాంధ్ర–కణేకల్లు : కనేకల్‌లో బుధవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంపై మొదటి రోజు సర్పంచులకు ఉపసర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. అందరూ గ్రామాలను ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేటట్లు చూడాలని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వి విజయ సింహారెడ్డి, అనంతపురం డీపీఆర్‌సి రిసోర్స్ పర్సన్ పాల్గొన్నారు.

నేడు అన్నదాత సుఖీభవ జమ

విశాలాంధ్ర–యాడికి: అన్నదాత సుఖీభవ పథకం పీఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాల్లో బుధవారం జమ చేయనున్నట్లు బుధవారం మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలిపారు. రూ.5వేల చొప్పున 7022 మంది రైతులకు మొత్తం 3 కోట్ల 51 లక్షల రూపాయలు, పీఎం కిసాన్ ద్వారా రూ.2 వేలు 6877 మంది రైతులకు ఒక కోటి 38 లక్షలు ఖాతాల్లో జమ చేస్తామన్నారు.

బాల్యవివాహాలను అరికట్టండి

విశాలాంధ్ర–కూడేరు: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ కార్యాలయంలో కూడేరు మండల అంగన్వాడి సూపర్వైజర్ సురేఖ గ్రామపంచాయతీ సర్పంచులు,ప్రజాప్రతినిధుల అధికారులుతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు, గ్రామాలలో బాల్య వివాహాలను అరికట్టాలని అతి చిన్న వయసులోనే వివాహాలు చేస్తే చట్టపరంగా అలాంటి వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అమ్మాయికి 18 , అబ్బాయికి 21 సంవత్సరం నిండాలని గ్రామస్తులకు తెలపాలన్నారు.

ఎస్‌టీయూ సభ్యత్వాల నమోదు

విశాలాంధ్ర–అనంతపురం రూరల్: జిల్లాలో ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించేందుకు ఎస్‌టీయూ ముందుంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం బ్రహ్మసముద్రం మండలంలో ని గొంచిరెడ్డిపల్లి, ఎర్ర కొండాపురం, నాగిరెడ్డిపల్లి, బైరసముద్రం, బ్రహ్మసముద్రం, ఎర్రపదొడ్డి, ఎరడికెర, వెస్ట్ కోడిపల్లి, మాముదూరు, కోనాపురం, పాల వెంకటాపురం పాఠశాల ఉపాధ్యాయుల నుండి సభ్యత్వాలు సేకరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ... ఉపాధ్యాయులకు మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ లీవ్ జీవో వెంటనే విడుదల చేయాలన్నారు. 11వ పీఆర్సీ బకాయిలు పెండింగ్లో ఉన్న ఇతర బకాయిలు చెల్లించాలని, 12వ పిఆర్సి కమిషను నియమించి వెంటనే ఐఆర్ 30 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు గత సంవత్సరం పదవ తరగతి వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో పాల్గొన్న ఉపాధ్యాయులకు తక్షణమే సి.సి.ఎల్‌లు మంజూరు చేయాలన్నారు. తక్షణమే సిసిఎల్‌లు మంజూరు చేయాలని లేకుంటే పోరాటం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, జిల్లా నాయకులు సుధాకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రోడ్డు సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర–పామిడి : ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌కు వెళ్లే రహదారి నెలలుగా దెబ్బతిని గుంతలుతో విద్యార్థుల రాకపోకలు కష్టంగా మారాయని విద్యార్థులు, తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, పామిడి ఇంచార్జ్ ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గుత్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొట్టం మాలిక్ బాషా ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డుకి గరుసు వేసి తాత్కాలిక మరమ్మతులు పూర్తి చేశారు. దీంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. త్వరలో రోడ్డుకు శాశ్వత పరిష్కారం చేస్తామని తెలిపారు.

పరిశుభ్రతపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర–బొమ్మనహాళ్: గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పరిశుభ్రత లక్ష్యాన్ని పూర్తి చేస్తామని ఎంపీడీవో విజయభాస్కర్ అన్నారు. బొమ్మనహాళ్ మండలాభివృద్ధి అధికారి కార్యాలయంలోనీ 'గ్రామాభివృద్ధి–శుభ్రత'పై మంగళవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. పరి శుభ్రత చర్యలు, వ్యర్థ నిర్వహణ, పచ్చదనం పెంపు, ప్రజా భాగస్వామ్యంపై డిజిటల్ అసిస్టెంట్లు శివ, రంగా, శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచులు కృష్ణ, పరమేష్, శకుంతలమ్మ, తిప్పేస్వామి, ముక్కన్న పాల్గొన్నారు.

వంతెన నిర్మాణ పనులు పరిశీలన

విశాలాంధ్ర–అనంతపురం: పెద్దవడుగూరు మండలం వీరన్నపల్లి గ్రామం వద్ద పుల్లేటి వంతెన నిర్మాణ పనులను మంగళవారం కలెక్టర్ ఓ.ఆనంద్ పరిశీలించారు. చిత్తూరు నుండి పామిడి వరకు కి.మీ 6/3 నుండి 6/51 కిలోమీటరు వరకు స్థానిక వంక మీదుగా చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పీఎంజిఎస్వై ఫేజ్–3 కింద 16.75 కోట్ల రూపాయలతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పని పురోగతిని ఖర్చు వివరాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామస్తులతో మాట్లాడగా వారు కూడా సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, తహసీల్దార్ ఉషారాణి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎంపిడిఓ పాల్గొన్నారు. పెద్దవడుగూరు మండలం కొండూరు సమీపంలో కలెక్టర్ పత్తి పంటను పరిశీలిం చారు.

ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా ఆంజనమూర్తి

విశాలాంధ్ర–నార్పల: వైసీపీ ఎస్టీసెల్ అధ్యక్షుడిగా జి.ఆంజనమూర్తిని బుధవారం ఎన్నుకున్నారు. కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, మండల కన్వీనర్ ఖాదర్ వలీ ఖాన్‌ని కలిసి వారికి కృతజ్ఞతలు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకొనే విధంగా పని చేయాలని సూచించారు.

పరిసరాలు పరిశుభ్రతపై దృష్టి

విశాలాంధ్ర–శెట్టూరు: మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో బుధవారం ఎంపీడీవో జిలాన్ భాష ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల్లో డ్రైనేజీ, పరిసరాల పరిశుభ్రత, అభివృద్ధిపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో జిలన్ భాష మాట్లాడుతూ గ్రామాల్లో డ్రైనేజీ సమస్య రాకుండా చూడాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రఘు రామారావు సర్పంచ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

విశాలాంధ్ర–శెట్టూరు: గత రాత్రి కర్ణాటకలో గౌరీపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో శెట్టూరు మండలం ములకలేడుకు చెందిన పోస్టల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న పోస్ట్ తిప్పేస్వామి మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త డా.తలారి రంగయ్య, రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పే స్వామి, ములకలేడు గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైసీపీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com కర్నూలు, బుధవారం 19, నవంబరు 2025

ఘనంగా సత్యసాయి రథోత్సవం

- 100 వ శత జయంతి వేడుకలు ప్రారంభం
- రథోత్సవంలో పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర-పుట్టపర్తి : శ్రీ భగవాన్ సత్యసాయిబాబా రథోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం వేద పండితుల వేదమంత్రోచ్ఛరణలతో రథోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. సత్యమ్మ దేవాలయం నుంచి ప్రారంభమై ఉత్తర గోపురం వరకు రథాన్ని లాగారు. విశేష ఆకర్షణగా కోలాటాలు, కళా జాతర బృందాలు, కీలుగుర్రాలు, డబ్బు వాయిద్యాలు, మంగళ వాయిద్యాలు, గరగర నృత్యం, పిల్లల వేషధారణ, భక్తులను అబ్బురపరిచాయి. సాయి నామస్మరణతో పురవీధులు పులకరించాయి. రథోత్సవ వేడుకల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ దంపతులు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్, సవిత, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, ఎమ్మెల్యేలు పల్లె సింధూర, పరిటాల సునీత, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపీ మురళీ మోహన్, కేంద్ర నెహ్రూ యువకేంద్రం మాజీ కో ఆర్డినేటర్ సోమగుట్ట విష్ణువర్ధన్ రెడ్డి, కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్, సత్యసాయి ట్రస్ట్ సభ్యులు రథాన్ని ముందు కులాలు భక్తిని చాటుకున్నారు. రథోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి పుట్టపర్తి పురవీధులలో సాయి భక్తులు బారులు తీరారు.స్వదేశీ విదేశీ భక్తులతో పుట్టపర్తి కిటకిటలాడింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి, సామకోటి ఆదినారాయణ, డీఎస్పీ విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి, ఐటీ శాఖ మంత్రికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-పుట్టపర్తి: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో పాల్గొనేందుకు మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి మంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేశారు. రాష్ట్ర రెవిన్యూ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్, చీఫ్ సెక్రటరీ విజయా నంద్, కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్, ఎంపీ బికేపార్థ సారథి, ఎమ్మెల్యేలు పల్లె సింధూరరెడ్డి, ఎంఎస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్, బండారు శ్రావణి, దగ్గుపాటి ప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, ప్రముఖ టిడిపి నాయకులు పరిటాల శ్రీరామ్, ప్రముఖ బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతి నిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

సెలవు రోజును మినహాయించండి.. ఎస్‌టీయూ

విశాలాంధ్ర-గోరంట్ల: పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందరోజుల కార్యాచరణ ప్రణాళిక నుండి రెండవ శనివారాలు, ఆదివారాలు, సంక్రాంతి సెలవులను మినహాయించాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు రామాంజనేయులు యాదవ్ డిమాండ్ చేశారు, మంగళవారం మండల పరిధిలోని పాఠశాలలలో ఎస్టీయూ సభ్యత కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విరామం లేని చదువుల వలన పిల్లలు మానసికంగా శారీరకంగా ఇబ్బంది పడతారని, విరామం లేని చదువుల వలన పిల్లలకు ఒనగూరే ప్రయోజనం ఏమీలేదని తెలిపారు. పిల్లల మానసిక సంసిద్ధతను దృష్టిలో పెట్టుకుని పదవ తరగతి వందరోజుల కార్యాచరణ ప్రణాళిక నుండి సెలవు రోజులను నియమించాలని తెలిపారు. ఇప్పటికే బోధనేతర పనులతో తీవ్ర మానసిక ఒత్తిడిలో ఉన్న ఉపాధ్యాయులకు సెలవు రోజుల్లో కూడా కార్యాచరణ ప్రణాళికను అమలు చేయడం తలకు మించిన భారమని తెలిపారు. గత సంవత్సరం వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సెలవు దినాలలో పనిచేసిన ఉపాధ్యాయులకు ఇంతవరకు సిసిఎల్‌లు మంజూరు చేయకపోవడం అన్యాయమన్నారు. ఈ సారి రెండవ శనివారం, ఆదివారాలు, సంక్రాంతి సెలవులను మినహాయించి ప్రణాళికను రూపొందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ దొడ్డం రవీంద్రనాథ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి గోపాల్ నాయక్, మండల బాధ్యులు విజయ్‌కుమార్, మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దళిత, గిరిజన, మైనార్టీలపై దాడులను అరికట్టాలి

విశాలాంధ్ర-సోమందేపల్లి: సామాజిక న్యాయం ఆత్మగౌరం కోసం దళిత గిరిజన మైనార్టీలపై దాడులను ఖండిస్తూ జనగణలో కుల గణన చేపట్టాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం సోమందేపల్లి మండల ఉప తాసిల్దార్ రెడ్డి శేఖర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం సమానత్వ సాధన ఆత్మగౌరం కోసం దేశవ్యాప్త ఆందోళన చేయాలని సిపిఐ జాతీయ సమితి పిలుపునిచ్చిందని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం ను చేపట్టి 11 ఏళ్ల కాలంలో దళిత గిరిజన మైనార్టీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయని, దేశంలో మతోన్మాద పాలన, అణిచివేత అంటిరానితనం కులమత వివక్షత హింస పెట్రేగిపోతున్నాయి ఆర్ఎస్ఎస్ సంఘ పరివార్ కను సన్నలలో భారత రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కుల సామాజిక న్యాయం సమానత్వం ఎక్కడ అమలు కాలేదు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో 2023 నివేదిక ప్రకారం షెడ్యూల్ కులాలు ఎస్సీ వారిపై జరిగిన నేరాలకు 57,789 కేసులు షెడ్యూల్ తెగులు ఎస్టీ వారి పైన జరిగిన నేరాలకు 12,960 కేసులు నమోదవుగా మహిళలపై 4, 48 లక్షలు నేరాలు నమోదవ్వడం విచారకరం అన్నారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గ వాయ్ పై సనాతవాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక మాత్రమే అన్నారు. ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు హత్యలకు తెగబడుతున్నారని గిరిజనుల పట్టుకొట్టేలా అడవి బిడ్డల హక్కులను హరించేలా అడవులను సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు పాలకుల కుట్రలు కుయత్తులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విధానాలు సమాజానికి దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిమిం అన్నారు. ఆంధ్రప్రదేశ్లో కూడా జనగణలో కులగణన చేపట్టి కులాల ప్రాతపదికన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి, సిపిఐ మండల కార్యదర్శి రాజగోపాల్, సహాయ కార్యదర్శిలు, ఎస్ చాంద్ బాషా, అంజనమ్మ, చేనేత కార్మిక సంఘం నాయకులు షీలా నారాయణస్వామి, గంగరాజు, శ్రీకాంత్, చంద్రశేఖర్, బాబాజాన్ మహిళా నాయకురాలు, నూర్జాన్ పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం నిరసన

విశాలాంధ్ర-తనకల్లు : సామాజిక న్యాయం ఆత్మగౌరం కోసం దళిత గిరిజన మైనార్టీలపై దాడులను ఖండిస్తూ జనగణలో కుల గణన చేపట్టాలని కోరుతూ మండల తాసిల్దార్ షాబుద్దీన్‌కు సిపిఐ నాయకులు కార్యకర్తలు కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మతోన్మాద పాలన సాగుతున్నదని, అణిచివేత అంటిరానితనం కులమత వివక్షత హింస పెట్రేగిపోతున్నాయన్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కుల సామాజిక న్యాయం సమానత్వం ఎక్కడా అమలు కావడం లేదన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో 2023 నివేదిక ప్రకారం షెడ్యూల్ కులాలు ఎస్సీ వారిపై జరిగిన నేరాలకు 57,789 కేసులు షెడ్యూల్ తెగులు ఎస్టీ వారి పైన జరిగిన నేరాలకు 12,960 కేసులు నమోదవుగా మహిళలపై 4, 48 లక్షలు నేరాలు నమోదవడం విచారకరం ఈ ఘోరాలు ప్రతి ఏటా పెరగడం ఆందోళనకరణం అన్నారు.ఆంధ్రప్రదేశ్లో కూడా జనగణలో కులగన చేపట్టి కులాల ప్రాతపదికన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని సిపిఐ డిమాండ్ డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ కన్వీనర్ రెడ్డప్ప మండల మహిళా కన్వీనర్ సుగుణమ్మ రవి రమణమ్మ రెడ్డప్ప రమణమూర్తి నిరంజన్ సుధాకర నాగమణి కిష్టప్ప పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలపై దాడులు అరికట్టాలి..

విశాలాంధ్ర-తలుపుల : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ రెడ్డి శేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో ఎస్సీ, ఎస్టీలపైన దాడులు జరుగుతున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వాటిని అరికట్టా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి అంజన్ బాబు, సిపిఐ మండల కార్యదర్శి జిగిలి ఈశ్వరయ్య, సిద్దయ్య, హస్సాన్, ఎల్వి రమణ అశోక్, హరి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు జాకబ్ మృతి.. పలువురి సంతాపం

విశాలాంధ్ర-హిందూపురం : జర్నలిజంలో గత 40 ఏళ్లుగా పనిచేసిన సీనియర్ జర్నలిస్ట్ జాకప్ మృతి పట్ల పలువురు జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు. ఓడిసికి చెందిన జాకప్ ఈనాడు దినపత్రికతో పాటు పలు పత్రికలలో జర్నలిస్టుగా పనిచేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ హిందూపురం నియోజకవర్గంలో 1983లో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటి నుంచి ప్రముఖ జర్నలిస్ట్ జాకప్ చేదోడు వాదోడుగా ఉంటూ తనదైన శైలిలో జర్నలిజం వృత్తిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు చాటుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరువేయడంలో పత్రిక రంగంలో ప్రత్యేకమైన ముద్ర వేసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి అనంతరం జిల్లా జర్నలిస్టులు జాకబ్ మృతదేహానికి ఘనంగా నివాళు లు అర్పిం చారు. ఆయన మృతి పట్ల ఉమ్మడి అనంతపురం జిల్లా జర్నలిస్టులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఓబుల దేవర చెరువులో ఆయన మృతదేహం వద్ద పుష్పగుచ్ఛాలు వేసి ఆయన సేవలను తెలుసుకొని కన్నీటి పరవంతమయ్యారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శాంతినగర్‌లో గల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న నాగిరెడ్డి తన కుమార్తె లిఖిత ప్రియాంక పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలోని తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ప్రార్థనా సమయంలో 36 మంది విద్యార్థులకు అవసరమైనటువంటి విద్యాసామగ్రిని వారు పంపిణీ చేయడం జరిగిందని హెడ్ మాస్టర్ ఉమాపతి తెలిపారు. అనంతరం హెడ్మాస్టర్ ఉమాపతి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం మా పాఠశాలలోని ఉపాధ్యాయుడు నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలుపుతూ పాఠశాల తరపున వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

లైట్లు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-కొత్తచెరువు : కొత్త చెరువులోని పెనుగొండ రహదారిలో ఉన్న రైల్వే బ్రిడ్జి వద్ద లైట్లు ఏర్పాటు చేయాలని. సౌత్ వెస్టన్ రైల్వే జీఎం మొబైల్ శరన్ మాతూర్‌కు మండల మానవ హక్కుల సంఘం నాయకుడు పాపన్న, ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్లో వినతిపత్రం అందజేశారు. రాత్రి సమయాల్లో అక్కడ లైట్లు లేక వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల శ్రీ సత్యసాయి అక్షరజ్యోతి శిక్షణా కేంద్రంలో సత్యసాయి భక్త బృంద సభ్యులు శ్రీవాణి లలిత శ్రీనివాసులు సందర్శించి పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సెంటర్‌లో విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్న పిల్లల తల్లిదండ్రులను సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాలపైన అవగాహన కల్పించారు, 30 మంది పేదలకు కందిబేడలు, నూనె, బెల్లం, గోధుమపిండి, ఉప్మా రవ్వ, సోపులు, టూత్‌బ్రష్‌తో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ దాతలకు కృతజ్ఞతలు తెలియజేసారు.

కొల్లాపూరి మహాలక్ష్మికి పూజలు

విశాలంధ్ర - అగళి : మండల పరిధిలోని రామాపురం గ్రామం లో వెలసిన శ్రీ కొల్లాపూరి మహాలక్ష్మి అమ్మవారికి కార్తీకమాసం చివరి మంగళవారం సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. మహాలక్ష్మి అమ్మవారికి వివిధ పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి సన్మానం

విశాలాంధ్ర-గాండ్లపెంట : రాష్ట్ర వైసీపీ పార్టీ పంచాయతీరాజ్ వింగ్ కమిటీ సెక్రటరీగా పోరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి నియమితులైన సందర్భంగా గాండ్లపెంట మండలంలోని వైసీపీ నాయకులు మంగళ వారం ఘన సన్మానం నిర్వహించారు. చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, కదిరి సమన్వయకర్త బి.ఎస్. మక్బూల్ అహ్మద్‌కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. కన్వీనర్ రవీంద్రరెడ్డి, జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ బాలు,నరసింహులు, వేణు గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

CHEQUE BOOK IS LOST

This is to inform the general public that some cheque leaves belonging to my/our account have been lost/misplaced and are no longer in my/our possession.

Account Holder Name : Swetha Steel Center (Vasantha Lakshmi)

Bank Name : Kotak Mahindra Bank

Branch : Dharmavaram

Account Number : 305011000209

The missing cheque leaves should be treated as cancelled. Anyone finding them or having any information is requested to contact the undersigned or the concerned bank branch immediately.

Contact Details:
Vasantha Lakshmi,
Dharmavaram
9490591965.

మార్కెట్ యార్డు చైర్మన్, డైరక్టర్లతో బాలయ్య సమావేశం

విశాలాంధ్ర- చిలమత్తూరు: హిందూపురం నియోజకవర్గం ఎమ్మెల్యే నందమూరి బాలయ్య మూడు రోజుల పర్యటనలో భాగంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ డైరెక్టర్లతో మంగళవారం ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా హిందూపురం మార్కెట్లో అభివృద్ధి చెందే విధంగా చూడాలని చిలమత్తూరు మార్కెట్ యార్డ్ నందు వారపు సంత ప్రతి శనివారం జరిగేందుకు సన్నాహాలు చేయాలని ప్రస్తుతం వారపు సంత వాహనదారులకు ఇబ్బందికరంగా మారిందని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు అంటూ చైర్మన్లు డైరెక్టర్లు ఆనందం వ్యక్తం చేశారు.

గ్రంథాలయాలతోనే మరింత విజ్ఞానం

విశాలాంధ్ర-గోరంట్ల: గ్రంథాలయాలలో మరింత విజ్ఞానం పొందవచ్చని ప్రతి ఒక్కరు విజ్ఞాన భాండాగారాలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జీఎం సురేష్ పిలుపునిచ్చారు, మంగళవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు సన్మానం గోరంట్ల గ్రంథాలయం నందు నిర్వహించారు, ముఖ్య అతిథులుగా జీఎం సురేష్ కమిటీ అధ్యక్షులు పారిశ్రామికవేత్త రామలింగారెడ్డి మాట్లాడుతూ జీఎం సురేష్ వారి ఫ్యామిలీ సేవా భావం గల కుటుంబమని, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావడం చాలా ఆనందంగా ఉన్నదని సన్మానించారు. గ్రంథాలయ అభివృద్ధికి శాయశక్తుల కృషిచేసి మరిన్ని పుస్తకాలను తీసుకొని విద్యార్థులకు సహకారం అందిస్తానని అన్నారు, జీఎం సురేష్ సినీ నిర్మాత గోరంట్ల మండలంలో రోహిత్ అనే అబ్బాయి హిందూపురం డిగ్రీ కాలేజీలో చదువుతూ కుస్తీ పోటీలలో గోరంట్ల మండలాన్ని రాష్ట్రస్థాయిలో తీసుకెళ్లారని అతడికి సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

వెంకయ్యనాయుడిని కలిసిన ధర్మవరం బీజేపీ నాయకుడు అంబటి సతీష్

విశాలాంధ్ర-ధర్మవరం: బిజెపి సీనియర్ నాయకుడు వెంకయ్య నాయుడుని ధర్మవరం బిజెపి సీనియర్ నాయకుడు అంబటి సతీష్ పుట్టపర్తిలో గౌరవంగా, మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం వారు పుట్టపర్తి లోని సత్యసాయిబాబా నూరవ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా, అదేవిధంగా రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగిందని అంబటి సతీష్ తెలిపారు. పలు విషయాలను వారితో చర్చించామన్నారు.

20వ తేదీన రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఉషోదయ పాఠశాల ఎదురుగా ఈనెల 20వ తేదీ రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నామని, స్వచ్ఛందంగా అందరూ పాల్గొని విజయవం చేయాలని రక్త బంధం ఆర్గనైజేషన్ నిర్వాహకులు కన్నా వెంకటేష్ చంద్రమౌళి తెలిపారు. పట్టణ ప్రముఖులు సంధా రాఘవ పుట్టినరోజు సందర్భంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, రక్త కొరత లేని సమాజ నిర్మాణం కోసం మా చిన్న ప్రయత్నంను చేస్తున్నామన్నారు.రక్తదానం చేయు దాతలు సెల్ నెంబర్ 9731135903 కు గాని 9177501081 కు సంప్రదించాలని తెలిపారు.

గోమాత సేవ దైవ సేవతో సమానం

విశాలాంధ్ర-ధర్మవరం: రక్త బంధం ట్రస్ట్ నిర్వాహకులు కన్నా వెంకటేశ్ ఆధ్వర్యంలో గోమాత సేవను పట్టణంలోని వివిధ చోట్ల గల పశువులకు, గడ్డి తగిన ఆహారాన్ని పంపిణీ చేసినట్లు రక్త బంధం ట్రస్టు నిర్వాహకులు కన్నా వెంకటేష్ తెలిపారు. రజనీ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో గోమాత ట్రస్ట్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. గాంధీనగర్, కదిరికేట్, కేశవ నగర్, తదితర ప్రాంతాలలో గోమాతలకు ఆహారాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

కుమ్మర కులస్తులు ఐక్యంగా ఉండాలి

విశాలాంధ్ర-ధర్మవరం: భవిష్యత్తు తరాలు మేలు కోసం కుమ్మర కులస్తులు అందరూ ఐక్యమత్యంగా ఉండాలని ఆమ్ ఆద్మీ పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ హరికృష్ణ కుమ్మర పేర్కొన్నారు. మంగళవారం మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రస్థాయి శాలివాహన సమన్వయ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన గుంటూరులో జరిగిందని, తాను ముఖ్య అతిథిగా వెళ్లి పలు విషయాలను తెలియ జేయడం జరిగిందని తెలిపారు. పార్టీలకు అతీతంగా మన కుమ్మరల అభివృద్ధికి కృషి చేయాలని కుమ్మర కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు

ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 29వ వార్డుకు చెందిన షేక్ మహబూబ్ బాషా కుమారుడు షేక్ ఫారూఖ్ ఎడిమా వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని బిజెపి నాయకులు మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకుని వెళ్ళగా మెరుగైన వైద్య చికిత్స కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని చేనేత నాయకులు గిర్రాజు నగేష్, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓం ప్రకాష్ గౌడ్, మంజునాథ గౌడ్, నాగభూషణ ఆచారి, ప్రదీప్, రాజేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

కవి ఎల్. ప్రఫుల్ల చంద్రకు సన్మానం

విశాలాంధ్ర-ధర్మవరం: గ్రంథాలయాల వారోత్సవాలు సందర్భంగా పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్‌నగర్‌లో గల పౌరశాఖ ప్రధాన గ్రంథాలయంలో కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ రచయిత కవి, గుర్రం జాషువా అవార్డు గ్రహీత ఎల్. ప్రఫుల్ల చంద్ర పాల్గొని గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు అంటూ కవిత వినిపించి రంజింప జేశారు. ఈ కార్యక్రమంలో మహిళా లైబ్రరియన్ అంజలి సౌభాగ్య వతి, పాల్గొని కవులు నక్కల వెంకటేష్,కాకుమాను రవీంద్ర, గాయకుడు జె.నాగరాజు ఆహ్వానించి, కవి సమ్మేళనం విజయవంతం చేసారు. కవి సమ్మేళనం సందర్భంగా తనను కవులను సత్కరించిన ధర్మవరం ప్రభుత్వ గ్రంథాలయం అధికారిని అంజలి సౌభాగ్యవతికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు అన్నదాత సుఖీభవకు మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా, కమలాపురం నియోజకవర్గం, పెండ్లిమర్రి మండలం, చినదాసరి పల్లి గ్రామం నుండి అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతుకు 7000 మంజూరు చేస్తూ, వర్చువల్గా రైతుల ఖాతాల్లో జమ చేయు కార్యక్రమం జరుగును, పెనుకొండ మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో మంత్రి సవిత ఆధ్వర్యంలో సభ జరుగును. కావున బుధవారం మండలంలోని రైతు సోదరులందరూ హాజరుకావాలని వ్యవసాయ సహాయ సంచాలకులు కృష్ణ మీనన్, వ్యవసాయ అధికారి చందన ప్రకటనలో తెలిపారు.

ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గుడిబండ మండలంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నిధులు విడుదల సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి పేర్కొన్నారు. దేవరహట్టి గ్రామంలోని టీడీపీ నాయకులు చిత్ర శేఖర్ పొలంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీర నరేష్, టిడిపి మండల అధ్యక్షుడు లక్ష్మీ నరసప్ప, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మూర్తి, మందలపల్లి వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు మద్దిలకుంటప్ప, డైరెక్టర్ ప్రకాష్, ఎంపీటీసీ వనజ శశిధర్, లాయర్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని బూదిలి తండా కు చెందిన రైతు శంకర్ నాయక్ గోరంట్ల రోడ్డులో రోడ్డు దాటు తుండగా కారు ఢీకొనడంతో అక్కడికక్కడే అతను మృతి చెందాడు, బాధిత కుటుంబాన్ని గోరంట్ల మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి స్థానిక కూటమి నాయకులతో కలిసి పరామర్శించారు, అలాగే ఆ కుటుంబానికి అండగా వుంటామని, భరోసా కల్పించి,ఆర్థిక సహాయాన్ని అందజేశారు,అలాగే ఎంపీటీసీ ఈడిగ మంజునాథ్ గౌడ్, ఈడిగ కుమార్ గౌడ్, గంధం బాలాజీ, శేషాద్రి,ఈడిగ రవి, బొంబాయి శ్రీరాములు, షబ్బీర్, రామచంద్ర, షఫీ, ధనుంజయ నాయక్, జావితి బయప్ప పాల్గొన్నారు.

సమాజంలో తల్లి పాత్ర కీలకం..

విశాలాంధ్ర-సోమందేపల్లి : సమాజంలో తల్లి పాత్ర ఎంతో కీలకం అని, అమ్మ వల్లే ఈ సృష్టి ఉందన్నారు ముస్లిం మైనారిటీ సోదరులు, మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం గర్భిణీలకు అన్నదానం చేశారు. ప్రతి మంగళవారం వివిధ ఆరోగ్య పరీక్షలకు వచ్చే గర్భిణీలకు ప్రభుత్వ వైద్యులు ఓంకార్,ఆయేషా బేగం ఆధ్వర్యంలో పరీక్షలు చేస్తారు, 10 నెలలుగా సోమందేపల్లికి చెందిన ముస్లిం మైనారిటీలు గర్భిణీలకు అన్నదానం చేస్తున్నారు, మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో మైనారిటీ నాయకులు మేస్త్రి అక్రమ్ భాష, వెల్డింగ్ షాపు సేక్షా,జామియా మసీదు ముతువల్లి మహమ్మద్, కార్యదర్శి కుళ్ళయప్ప,గూని కుళ్ళయప్పల ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యురాలు ఆయేషా బేగం సమక్షంలో అన్నదానం చేశారు, ప్రతి కాబోయే తల్లి తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రభుత్వ వైద్యులు చెప్పే సలహాలు పాటించాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో మొదలు పెట్టిన ఈ కార్యం నిరంతరాయం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో అన్సర్ భాష,బంగారు షాప్ షాషా,త్యాగి, సిహెచ్‌ఓ రవీంద్ర, ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ మీడియా ప్రతినిధి బాబాఫక్రొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 19, నవంబరు 2025

సెలైన్ బాటిల్ లీకేజీ పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం

విశాలాంధ్ర - విడపనకల్లు: మండల కేంద్రంలోని పీహెచ్‌సీ లో వైద్యుల నిర్లక్ష్యం మరోసారి వెలుగులోకి వచ్చింది. రోగికి సెలైన్ బాటిల్ అమర్చిన సమయంలో అదే బాటిల్ నుంచి లీకేజీ వల్ల మందు సరిపడనంతగా అందడం లేదని గమనించిన సంబంధిత కుటుంబ సభ్యులు వైద్య సిబ్బందిని ప్రశ్నించారు. అయితే సమయానికి స్పందించని సిబ్బంది నిర్లక్ష్యాన్ని రోగి బంధువులు తీవ్రంగా తప్పుబడుతున్నారు. ఈ విషయమే వైద్యాధికారి పుష్పను వివరణ కోరగా నేను పి.హెచ్.సి లోనే ఉన్నాను ఇక్కడ ఎలాంటి సమస్య అయితే నా దృష్టికి రాలేదు, దానికి తోడు ఇక్కడ దాదాపు 20 మందికి పైగా సెలైన్ బాటిల్ ఎక్కించి ఉన్నాము ఎవరని ఎలా చెప్పగలను అలా ఇక్కడ ఏమైనా సమస్య ఉంటే వారిని నా దగ్గరికి రమ్మను అని నిర్లక్ష్యపు సమాధానం చెప్పేరేకానీ రోగి దగ్గరకు వెళ్లి చూడలేదు. దీనికి తోడు సంబంధిత రోగి కుమారుడిని వైద్యుని గదికి పిలిపించుకొని మేము ఇలానే చేసేదే ఏమైనా చేసుకో వెళ్లి అని నిర్లక్ష్యం సమాధానం చెప్పడమైనది. దీని విషయమై అధికారులు ఈ ఘటనపై విచారణ జరిపి ఇప్పటికైనా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డ్యూటీ డాక్టర్స్, సిబ్బంది సరైన టైమ్ కు రావడంలేదని వారు ఇష్టానుసారంగా వచ్చి వెళ్తున్నారని కూడా రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొత్త కోర్సులు ప్రవేశపెట్టి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి

కలెక్టర్ ఓ.ఆనంద్

విశాలాంధ్ర-రాప్తాడు: సాంకేతిక శిక్షణ కేంద్రంలో (టీటీడీసీ)లో కొత్త కోర్సులను ప్రవేశపెట్టి మరికొంతమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సీడాప్ వారి ఆధ్వర్యంలో నగరంలోని పంగల్ రోడ్ లో ఉన్న టీటీడీసీ సెంటర్ లో నిర్వహిస్తున్న స్కిల్ కాలేజ్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా టీటీడీసీ యొక్క పరిసరాలను, తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులతో సంభాషించి శిక్షణ ప్రాముఖ్యత, నైపుణ్యం విశిష్టత గురించి వివరించారు. శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థుల నుంచి శిక్షణ ఎలా ఉంది, భోజనం, వసతులు ఎలా ఉన్నాయనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ శిక్షణ కాలంలో ఏకాగ్రత వహించి శిక్షణ తీసుకొని ఉపాధి పొంది స్వశక్తి మీద నిలబడి తల్లిదండ్రులకు బాసటగా, పదిమందికి ఆదర్శప్రాయంగా నిలవాలని సూచించారు. ఈ ప్రోగ్రాం గురించి విద్యార్థులు తమ గ్రామంలో ఉన్న నిరుద్యోగ యువతకు కూడా తెలపాలని సూచించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ సంస్థ పథక సందాలకులు టి.శైలజ, జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పి.సూర్యనారాయణ, డిపిఎం ఫైనాన్స్ సత్యనారాయణ, ఏపీఎం శ్రీనివాసులు, డిఎస్టివో ప్రతాప్ రెడ్డి, సిడాప్ సిబ్బంది పాల్గొన్నారు.

మాతృ, శిశు మరణాలు జరిగితే కఠిన చర్యలు తప్పవు

డి ఎంహెచ్ఓ డా. ఈ. బి. దేవి

విశాలాంధ్ర-అనంతపురం: మాతృ, శిశు మరణాలు జరిగితే కఠిన చర్యలు తప్పవు అని డిఎంహెచ్ఓ డా. ఈ. బి. దేవి పేర్కొన్నారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి దేవి అధ్యక్షతన అక్టోబర్ మాసంలో జిల్లాలో జరిగిన శిశు మరణాలు , మాతృమరణములు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్స్ సిబ్బందితో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈబిదేవి మాట్లాడుతూ... మాతృమరణాలు, శిశుమరణాలు నివారించాలని.. లేనిపక్షంలో అందుకు కారకులను గుర్తించి తగిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ముఖ్యంగా మాతృ మరణాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు, ప్రమాదకార లక్షణాలు ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి అప్పుడు వారితో పాటు వారి తల్లిదండ్రులు కు సైతం అందుబాటులో ఉండి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వారు సుఖప్రసవం కోసం అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాద కారణాలు ఉన్న వారిని గుర్తించి చైతన్య పరచడం మన బాధ్యత అన్నారు. ఐసిడియస్. ప్రాజెక్టు వారు, గర్భిణీ స్త్రీలకు అందించే న్యూట్రిషన్ ఫుడ్‌ను వారు సంపూర్ణంగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధపడకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల ఇంచార్జ్ అధికారి డావిష్ణుమూర్తి, మత్తు మందు నిపుణులుడాక్టర్ నవీన్ కుమార్, చిన్నపిల్లల నిపుణులు డాక్టర్ రవికుమార్, దినకర్, డా సుజాత, టీ.సుజాత స్త్రీ వైద్య నిపుణులు డా.నిసార్ బేగం, డిపియంఓ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ నారాయణ స్వామి,పి ఓయస్‌సిడి అండ్ఆర్ బిఎస్ కె,డి పిహెచ్ఎన్ఓ ప్రమీలా దేవి పాల్గొన్నారు.

టిడిపి మండల కన్వీనర్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-గుడిబండ: ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనరసప్పను మందలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు మద్దనకుంటప్ప,డైరెక్టర్ ప్రకాష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసప్ప మాట్లాడుతూ మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘం సీఈవో రాజన్న, లాయర్ శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వకృత్వపు పోటీలు

విశాలాంధ్ర-చిలమత్తూరు: గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వకృత్వపు పోటీలు 58వ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయ శాఖ అధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన వకృత్వము, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు, దాదాపు 45 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందన విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాలు 20వ తేదీ ముగింపు రోజు బహుమతులు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శశికళ , ఉపాధ్యాయుల శేషాద్రి, హర్షవర్ధన్ రెడ్డి, పీఈటి రామ్మూర్తి నాయక్ ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

కిరీకెరాలో 104 సేవలు

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని కిరికెర పంచాయతీ సిరికల్చర్ కాలనీనందు బేవినహళ్లి ప్రాథమిక వైద్యశాల డాక్టర్. పద్మజ, మంజునాథ్ ఆధ్వర్యంలో మంగళవారం 104 సేవలు నిర్వహించారు. దీర్ఘ కాలిక వ్యాధులైన బిపి, షుగర్ తో పాటు సాధారణ జబ్బులకు వైద్య చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ. మల్లప్ప, ఎం పిహెచ్ఎస్. కళావతి, ఎం ఎల్ హెచ్ పి. శాంతకుమారి, ఏఎన్ఎంలు, లక్ష్మీ, నాగరత్న తోపాటు ఆశా వర్కర్, వెంకట్‌లక్ష్మి పాల్గొన్నారు.

పరిశుభ్రతపై దృష్టిసారించాలి

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో బుధవారం ఎంపీడీవో వీరరాజు ఇ ఓ ఆర్ డి శశికళ అధ్యక్షతన మండలంలోని సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల్లో డ్రైనేజీ , పరిసరాల పరిశుభ్రత, అభివృద్ధిపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వీరరాజు మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామాల్లో డ్రైనేజీ సమస్య రాకుండా చూడాలని, శతను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చూడాలని పరిసరాలు పరిశ్రమంగా పరిసరాలు పరిశ్రమంగా ఉంచుకోవాలని తదితర సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-యాడికి: 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఉన్న గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాస రూప, క్విజ్ పోటీలు గ్రంథాలయ అధికారి మధుసూదన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మధుసూదన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని విద్యార్థులు బాగా చదువుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొత్త రాయుడు జ్యోతి, విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు .

పరిశుభ్రతపై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో బుధవారం ఎంపీడీవో వీరరాజు ఇ ఓఆర్‌డి శశికళ అధ్యక్షతన మండలంలోని సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల్లో డ్రైనేజీ , పరిసరాల పరిశుభ్రత, అభివృద్ధిపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వీరరాజు మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామాల్లో డ్రైనేజీ సమస్య రాకుండా చూడాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చూడాలని పరిసరాలు పరిశ్రమంగా పరిసరాలు పరిశ్రమంగా ఉంచుకోవాలని తదితర సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బుగ్గ రామలింగేశ్వరస్వామి సన్నిధిలో జెసి పవన్

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణం ప్రక్కనే పెన్నానది పారివాహక ప్రాంతంలో వెలసిన దక్షిణ కాశీగా పిలవబడే బుగ్గ రామలింగేశ్వరస్వామిని, రాజరాజేశ్వరిదేవి లను అనంతపురం జిల్లా పార్లమెంట్ ఇంచార్జ్ జెసి. పవన్ రెడ్డి మంగళవారం స్వామివార్లను దర్శించుకున్నారు. మొదటగా ఎమ్మెల్యే జెసి. అస్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో మెగా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ పివి. కృష్ణారెడ్డి, అనంతపురం జిల్లా పార్లమెంట్ ఇంచార్జ్ జెసి.పవన్ రెడ్డిని పురోహితులు పూర్ణకుంభంచే మేళ తాళాలతో ఆహ్వానం పలికారు. అనంతరం జెసి. పవన్ రెడ్డి బుగ్గ రామలింగేశ్వర స్వామికి, రాజరాజేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు ఆశీర్వదించారు.

నేడే పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ

విశాలాంధ్ర-కూడేరు: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పీఎం కిసాన్ 21 వ విడత, రాష్ట్ర ప్రభుత్వం,అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధులు రైతుల ఖాతాలో బుధవారం జమ చేయడం జరుగుతుందని కూడేరు మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. కూడేరు మండలం సంబంధించి పీఎం కిసాన్‌కు సంబంధించి 8,537 రైతు కుటుంబాలకి 1.71 కోట్లు, రూపాయలు రావడం జరిగిందని.అన్నదాత సుఖీభవ రాష్ట్రం విడుదల చేసిన 9,454 రైతు కుటుంబాలకి 4.73 కోట్లు రూపాయలు రైతులు తమ ఖాతాల్లోకి జమ చేస్తున్నట్లు అయిన విలేకరులకు తెలిపారు.

గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

విశాలాంధ్ర-గుంతకల్లు: స్థానిక కొంగనపల్లి, శంకర్ బండ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంనికి ముఖ్యం అతిథిగా వ్యవసాయ అధికారి లీనా వసుంధర హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంటలను పరిశీలించి వివిధ రకాల పంటలలో చీడపీడల సమస్యల గురించి వివరించడం జరిగిందినీ అన్నారు. ముఖ్యంగా కంది పంటను ఆశించే మారుకా మచ్చల పురుగు గూడు పురుగు నివారణ కొరకై "ప్లితోర" అనే పురుగుమందును 350 ఎంఎల్ ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచ్చికారీ చేసుకొని ఈ పురుగు ఉధృతిని తగ్గించుకొని పంటలు దిగుబడిన సాధించవచ్చు అని తెలపడమైనది. పెసర పంటలో పల్లాకు తెగులును వ్యాప్తి చెయించే పేను బంక తామర పురుగుల నుండి నివారణకై 100 గ్రాముల థయోమిథగ్జామ్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.

అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక ప్రధాన కార్యదర్శిగా నరెద్దుల

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలానికి చెందిన రచయిత నరెద్దుల రాజారెడ్డి రచనా ప్రతిభను గుర్తించి అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక తరపున జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. సంస్థ సత్యసాయి జిల్లా నూతన కమిటీలో భాగంగా ఆ సంస్థ సి.ఈ.ఓ కళారత్న కత్తిమండ ప్రతాప్ ప్రధాన జిల్లా కార్యదర్శిగా నరెద్దుల రాజారెడ్డిని నియమించారు. భవిష్యత్తులో జరగబోయే సాహిత్య కార్యక్రమాలను మండల స్థాయిలో విరివిగా జరపడం జరుగుతుందని తెలియపరిచారు.

ఈ సంస్థ ద్వారా నిరంతరం కవితా పోటీలు కవి సమ్మేళనాలు. కవితా గోష్టి. పుస్తక ఆవిష్కరణలు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తుంటారు. శ్రీ శ్రీ కళావేదిక దాదాపు 35 ప్రపంచ రికార్డులు సాధించి వేదికగా ప్రసిద్ధి చెందినదని నిర్వాహకులు తెలియపరిచారు. రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి పురుషోత్తం నాయుడు. జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం నరెద్దుల రాజారెడ్డి సాహిత్య సేవలకు గాను స్పందించి కళావేదిక ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేస్తూ ప్రశంసా పత్రం ప్రదానం చేశారు.

ఉద్దేహాళ్‌లో కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో రాయదుర్గం వైకాపా సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైకాపా ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వర్‌రెడ్డి హాజరై చంద్రబాబు ప్రభుత్వం పేద ప్రజలకు విద్యార్థులకు చేస్తున్న మోసాన్ని వివరించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి తెచ్చిన కళాశాలలను ప్రైవేటు పరం కాకుండా ప్రతి ఒక్కరూ సంతకాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో ఏర్పడే సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు ప్రసాద్ రెడ్డి, మాజీ డీలర్ వన్నూరు స్వామి, విశ్వనాథ్ రెడ్డి, ముత్తన్న, వైకాప నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు టు చంద్రమౌళి, తెలుగుదేశం నాయకులు లాలెప్ప, ఆనంద్ రాజులు, బిటి రమేష్,కవిటి మాబు, చాంద్ బాషా, వెంకటేశులు, కురుబ నాగరాజు పాల్గొన్నారు.

పచ్చదనం,పరిశుభ్రతపై శిక్షణ

విశాలాంధ్ర-గుమ్మఘట్ట: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ అధ్యక్షతన మంగళవారం క్లీన్ అండ్ గ్రీన్ అంశంపై సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. క్లీన్ అండ్ గ్రీన్ పాలసీలు, సమర్థమైన వ్యర్థ నిర్వహణ పద్ధతులు, గ్రామాల్లో శుభ్రతకు సంబంధించిన మార్గదర్శకాలు తెలియజేశారు. గ్రామ పరిసరాలలో పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన కల్పించారు పంచాయతీ స్థాయిలో ఆరోగ్య సురక్షిత వాతావరణం కాపాడుకునేందుకు స్థానిక స్థాయిలో పోరాటం చేయాల్సిందిగా ఎంపీడీవో హితబోధనలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

డిఎక్స్ఎడ్జ్‌తో మిట్స్ ఒప్పందం

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: వికసిత భారత్ విజన్ సమ్మేట్ 2025 లో భాగంగా డి ఎక్స్ ఎడ్జ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ నెంబర్ టీజీ రవికుమార్ తో బిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు వీసీ డా. సి యువరాజు పేర్కొన్నారు. ఈ ఒప్పందంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలో ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు, పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా శిక్షణ, పరిశోదాత్మక అన్వేషణలు, ఉపాధి అవకాశాలను విద్యార్థులకు అందించేందుకు తోడ్పాటు అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సూక్ష్మ, చిన్న మధ్యతరహా సంస్థ మినిస్టరీ కొండపల్లి శ్రీనివాస్, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ టి. శివ శంకర్ రెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-ఉరవకొండ : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఉరవకొండ గ్రంథాలయంలో విద్యార్థులకు నేటి సమాజంలో గ్రంథాలయాలు వాటి ఆవశ్యకతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా నవంబర్ 20వ తేదీన బహుమతులు ప్రదానం చేస్తామని గ్రంథాలయ అధికారి ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు మంజూరు

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్‌లో బుధవారం జరిగే కూటమి ప్రభుత్వం నిర్వహించే బహిరంగ ఈ సభలో రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం సమిష్టిగా పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధులు మంజూరు కార్యక్రమం కోసం రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని 38508 మంది రైతులకు 28.958 కోట్ల రూపాయల నిధులను రైతులకు జమ చేయు కార్యక్రమం కనేకల్లు మండలం కేంద్రంలో మధ్యాహ్నం 2.30 గంటలకు బస్టాండ్ నందు నిర్వహించడం జరుగుతున్నదని, అలాగే ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు హాజరుకానున్నారు, మండలంలోని రైతు సోదరులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలి అని తెలిపారు, ఈ కార్యక్రమంలో కోఆర్.డి జగదీష్ బాబు మండల వ్యవసాయ అధికారి,ఎంపీడీవో

చిత్రలేఖనం పోటీలకు విశేష స్పందన

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్‌లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా 5వ రోజు విద్యార్థులకు గ్రంథాలయం వాటి ప్రాముఖ్యత, సమాజంలో నేటి పాత్రతో పాటు చిత్రలేఖనం పైన పోటీలను నిర్వహించడం జరిగిందని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలిపారు. విద్యార్థులకు నచ్చిన జాతీయ నాయకుని చిత్రాలు గీయడం జరిగిందని ప్రముఖుల వ్యక్తుల చేత సెమినార్లను నిర్వహించుట మోడ్రన్ డిజిటల్ లైబ్రరీ గురించి తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓలు రాజేశ్వరి దేవి గోపాల్ నాయక్ స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ రామకృష్ణ విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు పెద్దన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది రాము, రమణనాయక్ ,గంగాధర్, సరస్వతమ్మ, 110 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ..

విశాలాంధ్ర-గుత్తి : పట్టణంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద బుధవారం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ కోటి పోటీ సంతకాల సేకరణ కార్యక్రమంను నిర్వహించనున్నామని వైసిపి పట్టణ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ సంయుక్త కార్యదర్శి సివి రంగారెడ్డిఈ కార్యక్రమము ను విజయవంతం చేయాలని తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 5వ రోజు గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వ్యాచారచన చిత్రలేఖ వాటిపైన పోటీలను నిర్వహించడం జరిగిందని. గ్రంథాలయ అధికారి రమేష్ నాయక్ ,తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షకు 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు ముగింపు రోజు బహుమతులను ప్రదానం చేస్తామన్నారు. హెచ్ఎం శివయ్య చౌదరి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలయ్య పర్యటన విజయవంతం

విశాలాంధ్ర-హిందూపురం : ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురంలో వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజలు, శంకుస్థాపనల నిమిత్తం వచ్చిన ఆయన మూడో రోజుల పర్యటన విజయవంతమైంది. ఈ నెల 15 న శనివారం చిలమత్తూరు మండలం కోడికొండ నుండి సోమఘట్ట వెళ్లే దారిలో ఉన్న కొడికొండ హిల్స్ గెస్ట్ హౌస్‌లో అధికారులు, నాయకులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. 16న హిందూపురం మండలం మలుగురు గ్రామంలో రూ.26.5 లక్షలతో నిర్మించిన పశువుల ఆసుపత్రి భవనాన్ని పశు వర్ధక శాఖ వ్యవసాయ సంచాలకులు పెంచలయ్యతో కలిసి ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభోత్సవం చేశారు. తదుపరి వాల్మీకి దేవాలయంలో వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటరమణప్ప, వాల్మీకి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్ కుమార్, గౌరవాధ్యకులు ఆదినారాయణ, వైస్ ప్రెసిడెంట్ రాజుతో కలిసి సందర్శన చేశారు.ఆర్టీసీ స్టాండ్‌లో ఆసుపత్రి భవనం ప్రారంభోత్సవం చేశారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

విశాలాంధ్ర-రొళ్ల: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసిడిఎస్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీమతి నాగమల్లేశ్వరి పేర్కొన్నారు.బాలల హక్కుల వారోత్సవాలు దత్తత మాసంను పురస్కరించుకుని ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి ప్రమీల ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సత్యసాయి జిల్లా సిబ్బంది చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని కొత్తపాళ్యం గ్రామంలో రొళ్ల, అగళి మండలాల అంగన్వాడి కార్యకర్తలకు సమావేశం నిర్వహిం చారు. తొలత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో మరియు సిబ్బందితో కలిసి బాలల హక్కులు, వారి పరిరక్షణ లైంగిక వేధింపుల నుండి బాలలకు రక్షణ, సాంకేతిక మాధ్యమాల ద్వారా పిల్లల పై జరుగుతున్న దోపిడి నిర్మూలన వంటి అంశాలపై ర్యాలీ నిర్వహించారు.

ప్రభుత్వ కళాశాలలలో నాణ్యమైన విద్య

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ కళాశాలలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వనిత వాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణము గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాణ్యమైన విద్యను పొందండి అనే కార్యక్రమాన్ని తాము నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో అధ్యాపకులు సునీత వనతి తాజ్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం కూడా ప్రతి విద్యార్థికి పలు పథకాలు సౌకర్యాలు అందిస్తోందని కూడా వారు తెలిపారు. కావున పదో తరగతి ఉత్తీర్ణులైన తర్వాత విద్యార్థులు అందరూ కూడా ప్రభుత్వ కళాశాలలో చేరాలని వారు విజ్ఞప్తి చేశారు.

పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.32.83 కోట్లు మంజూరు

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గంలో పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద 47680 మంది రైతులకు రూ, 32,83 కోట్ల రూపాయలు అర్హులైన రైతుల ఖాతాల్లోకి బుధవారం ప్రభుత్వం జమ చేయనున్నట్లు ఉరవకొండ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉరవకొండ మండలంలో 8818 మంది రైతులు, వజ్రకరూరు 10789, విడపనకల్లు 10 568, బెలుగుప్ప 80 51, కూడేరు 94 54 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ, 23.84 కోట్ల రూపాయలు, పిఎం కిసాన్ పథకం కింద రూ, 8,99 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలోకి జమ కానున్నట్లు ఆయన తెలిపారు.

సమర్థవంతంగా మురుగు కాలువల నిర్వహణ

విశాలాంధ్ర-రాప్తాడు: రాప్తాడు గ్రామపంచాయతీలో ప్రతి వీధిలోను మురుగు కాలువలను సమర్దవంతంగా నిర్వహిస్తామని ఎంపీడీఓ బి. విజయలక్ష్మి అన్నారు. గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం నిధులతో కొత్తగా నిర్మిస్తున్న మురుగు కాలువలను మంగళవారం తనిఖీ చేశారు. డాక్టర్ అంబేద్కర్ (ఎస్సీ) కాలనీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పంచాయతీ సర్పంచ్ సాకే తిరుపాల్, ఏపీఓ సావిత్రి, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ శమంతకమణి, సచివాల సిబ్బంది ఉన్నారు.

తలనీలాల వేలం పాట వాయిదా

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తులు స్వామికి సమర్పించే తలనీలాల సేకరణకు మంగళవారం ఆలయ మండపంలో వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ముగ్గురు పాల్గొనగా గతేడాది కంటే తక్కువకు పాట పాడటంతో అధికారులు వేలాన్ని వాయిదా వేశారు. అలాగే దేవాలయ భూములకు కౌలుకు ఇవ్వడానికి వేలం పాటలో నిర్వహించగా గుత్తదారులు ఎవరూ కూడా రాకపోవడం వల్ల వాయిదా వేశారు. తదుపరి వేలం తేదీని మళ్లీ ప్రకటిస్తామని ఆలయ ఇంచార్జ్ కార్యనిర్వాహణ అధికారి తిరుమలరెడ్డి తెలిపారు. వేలం పాటలు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాయంపల్లి నాగరాజు, విజయభాస్కర్, గోవిందు, అమిద్యాల బోక్కశం రాజశేఖర్, రామాంజనేయులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టపర్తికి మున్సిపల్ కార్మికులు...

విశాలాంధ్ర-గుత్తి: రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు విచ్చేయునున్న కార్యక్రమంలో భాగంగా గుత్తి మునిసిపాలిటి నుండి కమీషనర్ బి.జబ్బార్ మియా 10మంది మున్సిపల్ కార్మికులు, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషా ఇద్దరు శానిటేషన్ సెక్రెటరీలు శానిటేషన్, ప్రజారోగ్య దృష్ట్యా ప్రత్యేక శానిటేషన్ విధులకు హాజరవుతున్నట్లు కమీషనర్ బి.జబ్బార్ మియా ప్రకటనలో తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య

విశాలాంధ్ర-శెట్టూరు: గత రాత్రి కర్ణాటక లో గౌరీపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో శెట్టూరు మండలం ములకలేడు గ్రామానికి చెందిన పోస్టల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న పోస్ట్ తిప్పేస్వామి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త డా.తలారి రంగయ్య, రాష్ట్ర కార్యదర్శి బోయతిప్పే స్వామి,ములకలేడు గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల మీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు అనంతరం నిర్వహించిన అంతమయాత్రలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ జడ్పిటిసి మంజునాథ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాయుడు, ఎంపీపీ సోమనాథ్ రెడ్డి, సంధ్యారాణి, బోయ తిప్పేస్వామి, బాబురావు, గౌరయ్య పాల్గొన్నారు.

పచ్చదనం, పరిశుభ్రతపై శిక్షణ..

విశాలాంధ్ర-కూడేరు : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గ్రామపంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రభుత్వ అధికారులు పంచాయతీ సెక్రెటరీలు ఒక్కరోజు శిక్ష కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ట్రైనర్లుగాఇప్పేరు గ్రామపంచాయతీ కార్యదర్శి పవన్ కుమారి, ఆర్డబ్ల్యూఎస్ జేఈ నాగదివ్య, మండల ఇంజనీర్ రమణయ్య, ఏపీవో పోలేరయ్య, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో కూడా పచ్చదనం పరిశుభ్రత పాటించడంలో, సర్పంచులు, ఉపసర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషించవలెనని పల్లెలు పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండేటట్లు గ్రామాలలో ఉన్న ప్రజలకు అవగాహన కలిగించాలని కోరారు.